15 ANNIVERSARY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
30-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 28

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టు కేంద్ర కమిటీ బహిరంగ లేఖ

**ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరపాలి: మావోయిస్టు నేత అభయ్**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. కాగా సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించి, ఎలాంటి షరతులు లేకుండా శాంతి చర్చలు జరపాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా 2024 జనవరి నుంచి కేంద్ర, రాష్ట్ర పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలు ఆపరేషన్ 'కగార్' పేరుతో మావోయిస్టు విప్లవోద్యమ ప్రాంతాల్లో

2లో

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

8లో



# కగార్‌పై కంగారు

మధ్య భారతంలో ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల ప్రాబల్యం అధికం. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కేంద్రంగా మావోయిస్టుల కార్యకలాపాలు సాగుతున్నాయి. వారి నిర్మూలనే లక్ష్యంగా గత కొద్దికాలంగా అప్రతిహతంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట సాయుధ చర్యలు కొనసాగిస్తున్నది.

“ **క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో** ఈ ఆపరేషన్‌పై తెలంగాణ వేదికగా ఆయా రాజకీయ పార్టీలు నిరసన గళాలు విప్పుతున్నాయి. రోజురోజుకు ఈ స్వరాలు పెరుగుతున్నాయి. నక్సలైట్ అనుకూల, వ్యతిరేక విధానాలను పక్కకు పెట్టి, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సాయుధ బలగాల ఆధ్వర్యంలో

### ఆపరేషన్ కగార్‌పై నిరసన గళాలు

### మావోయిస్టులతో శాంతి చర్చలకు డిమాండ్లు

- పౌరహక్కుల నేతలకు రాజకీయ పక్షాల మద్దతు
- కగార్‌పై మెట్టు దిగేదిలేదంటున్న కేంద్రం!
- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- షెడ్యూల్ 5 ప్రకారం ఆదివాసీల హక్కులు కాపాడాలి: సీతక్క
- సమయావధితో కూడిన కాల్పుల విరమణ ప్రకటించాలి

- మిగతా 2వ పేజీలో



## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు

చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

## చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు

జిల్లా పార్టీలో మీరే సర్వస్వం..గెలుపు బాధ్యతా మీదే

పార్టీ జిల్లా అధ్యక్షులతో భేటీలో జగన్ దిశానిర్దేశం



అమరావతి: జిల్లాల్లో మీరే సర్వం.. మీరే పార్టీ.. పార్టీయే మీరు.. అని వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్ అన్నారు.

2లో



8లో

## తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

ఎంత ధాన్యం కొన్నారో లెక్కలు చెప్పండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు

## నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

**పహల్గామ్ ఘటన..పరిణామాలపై చర్చ**

**భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్**



8లో

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం

సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాటుచేశారు

అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు.

3లో





## మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా ?

కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం

ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు

మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం

మృతులకు జనసేన పక్షాన సంతాపం

కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్

9లో

## ఆర్టీసీ సమ్మె సైరన్.. మే 7 నుంచి బస్సులు బంద్..!!



**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది.

2లో

# కగార్‌పై కంగారు

(మొదటి పేజీ తరువాయి)

వందలాది మంది మావోయిస్టులను, అమాయక ఆదివాసులను హత్య చేయడాన్ని ఖండిస్తూ దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా అనేక ప్రజాస్వామిక, విప్లవ ప్రజా సంఘాలు, పార్టీలు, సామాజిక సంస్థలు, కార్యకర్తలు, ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ మేధావులు వందలాది మంది ఉద్యమిస్తున్నారు. ఆపరేషన్ 'కగార్' ను తక్షణం నిలిపివేసి, కాల్పులు విరమించి ప్రభుత్వం, మావోయిస్టులు కలిసి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మా పార్టీ కేంద్రకమిటీ ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని నేను మార్చి 28 వ తేదీన ఒక పత్రికా ప్రకటన విడుదల చేసాను. మా పీ.ఎల్.జీ.ఏ. బలగాల సాయుధ చర్యలను నిలిపివేయాలని మా కామ్రేడ్స్ ఆదేశాలు జారీ చేసారు. శాంతి చర్చల కోసం మా పార్టీ వైపు నుంచి నేను ఇచ్చిన ప్రకటన, దండకారణ్యంలోని ఉత్తర్ –



## ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలి

పశ్చిమ్ సబ్ జోనల్ బ్యూరో వైపు నుంచి కామ్రేడ్ రూపేష్ ఇచ్చిన రెండు ప్రకటనలతో కలిసి ఇప్పటికే మూడు పత్రికా ప్రకటనలు విడుదల అయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఝూర?ండ్ రాష్ట్రంలో బొకారో హత్యాకాండలో మా కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్ తదితర కామ్రేడ్స్ ను హత్య చేసాయి. మిగతా మావోయిస్టులు లొంగిపోకపోతే ఇదే గతి పడుతుందని హెచ్చరికలు చేస్తున్నాయి. తాము భారతదేశ రాజ్యాంగంలో రాసుకున్న మనిషికి జీవించే హక్కును కాలరాచి వేస్తున్నాయి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికయ్యామని చెప్పుకుంటూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి. ఆయుధాన్ని ఆయుధంతోనే ఎదుర్కొంటామని బహిరంగంగానే మాట్లాడుతున్నాయి. ఛత్తీస్ గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో కర్రెగుట్టల ప్రాంతాన్ని దిగ్బందించి తెలంగాణ, ఛత్తీస్ గఢ్. మహారాష్ట్ర నుంచి 10 వేల మంది పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలను మోహరించి 5 రోజుల నుంచి పెద్ద ఆపరేషన్ సాగిస్తూ మా కామ్రేడ్స్ ను ఆరుగురిని హత్య చేయడమే కాకుండా పార్టీ నాయకత్వాన్ని హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం. మా పార్టీ ఎలాంటి షరతులు లేకుండా చర్చలకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఈ విధంగా విప్లవకారులపై, ఆదివాసీలపై హత్యాకాండలు సాగిస్తే శాంతి చర్చల కోసం కొనసాగుతున్న ప్రక్రియకు ఏమాత్రం అర్థం లేకుండా పోతుంది. శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం కోసం ఈ హత్యాకాండ లను ఆపాల్సిందిగా, దేశవ్యాప్తంగా ఛత్తీస్ గఢ్, ఝూర?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో సమయావధితో కూడిన కాల్పుల విరమణను ప్రకటించాల్సిందిగా మా పార్టీ కేంద్రకమిటీ మరోసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తోంది. శాంతి చర్చల కోసం, సమస్య పరిష్కారం కోసం మా న్యాయమైన ఈ డిమాండ్ కు మద్దతు ప్రకటించాల్సిందిగా, శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాల్సిందిగా దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా యావత్తు ప్రజాస్వామికవాదులను, శాంతికాముకులను, పీడిత ప్రజలను, పీడిత సెక్షన్లను, పీడిత జాతులను మా పార్టీ కేంద్రకమిటీ కోరుతోంది.

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగిస్తున్న రక్తపాతం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయుధ బలగాల దాడుల్లో అమాయక ఆదివాసీ యువత మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ యుద్ధంలో ఇరువైపులా ప్రాణ నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలన్న డిమాండ్లు క్రమంగా పెరుగుతున్నాయి. కొన్ని నెలలుగా ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతంలో నిత్యం పదుల సంఖ్యలో మావోయిస్టులు మృత్యువాత పడుతున్న విషయం తెలిసిందే. ఇరువర్గాల మధ్య యుద్ధకాండలో సాయుధ బలగాల ప్రతినిధులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిమధ్యలో ఆదివాసీలు నలిగిపోతున్నారు. గిరిజన గూడాలు, పల్లెలు నిత్యం దాడులతో తల్లడిల్లిపోతున్నాయి.

## మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా ముందుకు !

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్‌లో కొద్దికాలం క్రితం అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరుతో దాడి కొనసాగిస్తున్నాయి. అటవీ ప్రాంతాలలో వేల సంఖ్యలో సాయిధబలగాలను మోహరించి, బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలపై ఉక్కు పాదాన్ని మోపుతున్నాయి. మావోయిస్టులకు కేంద్రంగా నిలిచిన అబూజ్ మాడ్ లాంటి కీలకమైన స్థావరంతోపాటు కర్రెగుట్టలను కూడా సాయిధ బలగాలు స్వాధీనం చేసుకొని బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి మావోయిస్టుల ఉనికి లేకుండా చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో గత ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న యుద్ధంలో ఇప్పటికే 250 పైగా మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్యులు, ప్రధాన నాయకులు ప్రాణాలు కోల్పోయారు. వందల సంఖ్యలో మావోయిస్టు సాధారణ కార్యకర్తలు, సానుభూతిపరులు, కొందరు నాయకులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ వరుస ఎన్‌కౌంటర్లలో మరణించినవారిలో ఎక్కువమంది ఆదివాసీలు కావడం గమనార్హం. వచ్చేయేడాది మార్చి నెలాఖరు లక్ష్యంగా దేశంలో మావోయిస్టులనే వారు లేకుండా నిర్మూలిస్తామంటూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పదేపదే ప్రకటిస్తూ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు.

## స్పందించిన తెలంగాణ సమాజం !

ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, మృతుల సంఖ్య, సాయుధ బలగాలు అటవీ ప్రాంతంలో సాగించిన ఆధిపత్యం, వేల సంఖ్యలో బలగాలు మావోయిస్టు స్థావరాలను చుట్టుముట్టి చేస్తున్న దాడులు తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణలోని పౌర సమాజం, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక శక్తులు తీవ్రంగా స్పందించాయి. శాంతి చర్చలకు ప్రతిపాదన చేస్తూ ఒక కమిటీ ఏర్పడింది. శాంతి చర్చల కమిటీ ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం సాగుతోంది. మరోవైపు దీనిలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉంటే బాగుంటుందని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది. ఇలా ఉండగా శాంతి చర్చల కమిటీ ఏర్పడకం ముందు నుంచి సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, జనశక్తి, మాస్ లైన్, సీపీఎం, టీజెఎస్ లాంటి పార్టీలు ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.



## శాంతి చర్చల కమిటీతో ఎజెండాపైకి సమస్య !

రాష్ట్రంలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటు తర్వాత ఈ విషయం మరింతగా చర్చల్లోకి వచ్చింది. తాజాగా కర్రెగుట్టలను వేల సంఖ్యలో సాయుధ బలగాలు చుట్టుముట్టడంతో భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అయింది. అదృష్టవశాత్తు ఈ సంఘటనలో ప్రాణ నష్టం తప్పినప్పటికీ తెలంగాణ సమాజంలో విస్తృత చర్చకు దారితీసింది. ఇదే సమయంలో శాంతి చర్చల కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదివారం సమావేశం కావడం, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో చర్చ మరింత పెరిగింది. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కూడా కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేయడంతో గొంతులు మరింత పెరిగాయి. సోమవారం ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ హెూం మంత్రి జానారెడ్డి, కేశవరావు లతో చర్చలు జరపడంతో ఈ అంశానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు లేదా దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ అధికార బీజేపీపై ఒత్తిడి తెచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. ఎవరి రాజకీయ అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటే మంచిదనే అభిప్రాయం తెలంగాణ సమాజంలో మరోసారి వ్యక్తం అవుతుంది.

## మావోయిస్టులతో చర్చలు జరపాలి

### సీతక్క, తెలంగాణ మంత్రి




ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర సర్కార్ ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలి. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయి. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయి. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయి. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరగాలని ఆదివాసీ బిడ్డగా కోరుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నాను. చర్చలు రెండువైపులా ప్రాణ నష్ట నివారణకు మార్గం చూపుతాయి.



# ఆర్టీసీ సమ్మె సైరన్.. మే 7 నుంచి బస్సులు బంద్..!!

(మొదటి పేజీ తరువాయి)

మే 7 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న ప్రకటించారు. ఆర్టీసీ సమ్మె పై నారాయణగూడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన కార్మిక సంఘాలు సమ్మె వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న. మే డే స్పూర్తితో ఆర్టీసీ సమ్మెకు సిద్దమైనం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలి. మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలి. సమ్మెకు ముందు ఆర్టీసీ కార్మికులు మే5 న కార్మిక కవాతు చేపడుతున్నాం. ఆర్టిసి కళ్యాణ మండపం నుంచి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫాం లో కవాతు ఉంటుంది.మే 7 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మె కు వెళ్ళబోతున్నం. కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జెఏసిలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదు . యూనియన్ లకు అతీతంగా అందరు సమ్మెకు కలిసి రావాలి. సీఎం త్వరగా ఆర్టీసీ విలీనాన్ని చేపట్టాలి. ఆర్టీసీలో ప్రజాపాలన చేయాలని కోరుతున్నాం. ప్రైవేటీకరణకు మూలమైన ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలి. 2021 వేతన సవరణ చేయాలి, పెండింగ్ బకాయిలు చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా ఆర్టిసి కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వంలో ఆర్టిసి విలీన ప్రక్రియ చేపట్టాలి. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలి. సీఎం వెంటనే ఆర్టీసీలో నెలకొన్న సమస్యల పై తమ వైఖరి తెలపాలి అని డిమాండ్ చేశారు.




సమ్మె ఆగదు: ఆర్టీసీ జెఏసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డి !ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మే 7 న సమ్మె కు వెళ్తున్నాం. ఇప్పటికే లేబర్ కమిషన్ కు సమ్మె పై లేటర్ ఇచ్చాం. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే 7వ తేది నుంచి సమ్మె జరుగుతుంది. సీఎం ఆర్టీసీ పై మీ వైఖరి చెప్పండి, మా సమస్యలను పరిష్కరించండి. చిత్త శుద్ది ఉంటే మిగతా అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి . ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు, ప్రై వెట్ బస్సులను నడపొద్దు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టిసి ఉద్యోగులకిచ్చిన హామీల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలి. సంస్థలో పారిశ్రామిక అశాంతి కలగకుండా చూడాలని జేఏసీకోరుతోంది.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## లండన్‌లో ఆచూకీ లేకుండా పోయిన తెలంగాణ విద్యార్థి

**లండన్‌లో నిజామాబాద్ జిల్లా విద్యార్థి అదృశ్యం**

**సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం పంపిన విద్యార్థి తల్లి హరిత**



విద్యార్థి ఆచూకీ కోసం ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్‌లోని ఇండియన్ హైకమిషన్‌కు లేఖ రాసిన సీఎస్‌లండన్‌లో తెలంగాణ విద్యార్థి అదృశ్యమయ్యాడు. నిజామాబాద్ జిల్లా, ముప్కాల్ మండలం, రెంజర్ల గ్రామానికి చెందిన నల్ల అనురాగ్ రెడ్డి విద్యార్థి వీసాపై జనవరిలో లండన్‌కు వెళ్లాడు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం నుంచి ఆయన కనిపించకుండా పోయాడు. కుమారుడు అదృశ్యం కావడంతో తల్లి హరిత, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.లండన్‌లో తప్పిపోయిన తన కుమారుడి ఆచూకి తెలుసుకొని ఇండియాకు రప్పించాలని కోరుతూ హరిత సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రికి వినతి పత్రాన్ని పంపారు. యూకేలోని కార్డిఫ్ ప్రాంతంలో ఈ నెల 25 సాయంత్రం నుంచి తన కుమారుడి జాడ తెలియకుండా పోయిందని హరిత తన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ దీనిపై వెంటనే స్పందించారు. సీఎంఓ, జీఏడీ, ఎన్ఆర్ఐ అధికారులతో ఆయన మాట్లాడారు. దీంతో ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్‌లోని ఇండియన్ హైకమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) లేఖ రాశారు.

# తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

## ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు.. మంత్రి సీతక్క వెల్లడి

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా



నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

## సంగారెడ్డి జిల్లా కార్యక్రమంలో ఘటనను ఖండించిన మంత్రి

**ప్రతి భారతీయుడు దేశ రక్షణకు సిద్ధంగా ఉండాలని పిలుపు**

**దేశం పిలిస్తే ప్రాణాలు అర్పించేందుకు సిద్ధమన్న ఓ మాజీ సైనికుడి వ్యాఖ్యలను గుర్తు చేసిన మంత్రి**



జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ దాడి దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల హేయమైన చర్యలకు తగిన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించా రు.దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. "పనికిమాలిన దేశాలు చేసే హేయమైన చర్యలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఇది" అని ఆమె వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం ప్రతి ఒక్క భారతీయుడు నడుం బిగించి, ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం ప్రతి పౌరుడూ ఒక సైనికుడిలా నిలబడాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఒక మాజీ సైనికుడి మాటలను గుర్తుచేశారు. "దేశం పిలిస్తే మేము రెక్కలు కట్టుకొని వచ్చి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధం" అని ఒక మాజీ సైనికుడు చెప్పారని ఆమె వెల్లడించారు. ఇలాంటి యోధులకు దేశ ప్రజలందరూ అండగా నిలవాలని, ఉగ్రవాదంపై పోరాటంలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం



(మొదటి పేజీ తరువాయి)

'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ. 80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మిడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.


## భగవద్గీత శ్లోకంతో... ఆసక్తికర ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్

**స్మితా సబర్వాల్ ను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**'కర్మణ్యే వాధికారస్తే' అంటూ స్మిత ట్వీట్**

**పర్యాటక శాఖలో అత్యుత్తమ సేవలు అందించానన్న స్మిత**

తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న స్మితా సబర్వాల్‌ను ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆమె స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌కు పర్యాటక శాఖ బాధ్యతలను అప్పగించింది. స్మితా సబర్వాల్‌ను రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్మితా సబర్వాల్ స్పందించారు. భగవద్గీతలోని "కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన" శ్లోకాన్ని ఉటంకిస్తూ ఆమె తన పోస్ట్‌ను ప్రారంభించారు. "పర్యాటక శాఖలో నాలుగు నెలలు పనిచేశాను. నా వంతుగా అత్యుత్తమంగా సేవలు అందించేందుకు ప్రయత్నించాను. రాష్ట్రానికి మొట్టమొదటిసారిగా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 2025-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాం. ఇది ఇప్పటివరకు నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశానిర్దేశం చేయడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించడానికి బలమైన పునాదిగా నిలుస్తుంది" అని ఆమె వివరించారు.హైదరాబాద్ లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీల గురించి ఆమె ప్రస్తావిస్తూ... "ఒక గ్లోబల్ ఈవెంట్‌కు అవసరమైన ప్రణాళిక, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పునాది వేశాను. ఇది అనేక



అవకాశాలకు తలుపులు తీస్తుందని నేను విశ్వసిస్తున్నాను. పర్యాటక శాఖలో పనిచేయడం గర్వంగా, గౌరవంగా భావిస్తున్నాను" అని అన్నారు. స్మితా సబర్వాల్ చేసిన ఈ పోస్ట్‌పై పలువురు నెటిజన్లు స్పందిస్తూ, పర్యాటక రంగంలో ఆమె చేసిన కృషిని ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు.కాగా, ఇటీవల హైదరాబాద్ శివార్లలోని కంచ గచ్చిబౌలి భూముల కేటాయింపు వ్యవహారంలో స్మితా సబర్వాల్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలోనే ఆమెపై బదిలీ వేటు పడి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

**దుబాయ్ మీదుగా పాక్ పకు పయనం**

హైదరాబాద్,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు- అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. గడువులోపు దేశం విడిచి వెళ్లని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరికాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లిపోయారు. అయితే పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29 వరకు కేంద్ర ప్రభుత్వం డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

**సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు**

**పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం**


**కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

హైదరాబాద్: పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.

## ఎడిటోరియల్

పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల

## పాక్ పాచికల్ని పారనీయొద్దు!



నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా!

ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది.పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి.

## పన్నుల విధానంతో ధరల స్వారీ!

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామాన్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు




ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు

విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమేలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా.. పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు.

మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా

## (ఆధ్యాత్మిక చింతన)

### అదృష్టం బజారు వస్తువు



**కాదు! (ఆధ్యాత్మిక చింతన ) తిరుమల,ఏప్రిల్28(ఆర్ఎన్ఎ): ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది.**

## పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

### వాటిని తగ్గిస్తే కొంత మేరకుమేలు.. అప్పడే సామాన్యులకు ఊరట

దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నట్లైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జిఎస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే

పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశుద్ధి చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో




పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటితోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.




# నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్‌లో రూ.2.93 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీహాల్ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజల అవసరాలను గుర్తించి వాటిని అనుగుణంగా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో 2.93 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ముఖ్య ధ్యేయమన్నారు. కోట్లాధి రూపాయలను కేటాయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నార్సింగి మార్కెట్ చైర్మన్ కోట వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, పాక్స్ చైర్మన్ తోలుకట్ట కృష్ణ, కమీషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పత్తి ప్రవీణ్, నరేష్,దుర్గేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్,అమరేందర్ రెడ్డి,ఉషారాణి,మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహ, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్ద పులి కిషన్, డైరెక్టర్ ఓం ప్రకాష్ రెడ్డి,డైరెక్టర్ మాచర్ల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ శ్రీ,డిఈఈ నరేష్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, మహిళలు,కార్యకర్తలు, మున్సిపల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబుల్‌రెడ్డినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి సెక్టార్‌లో ఉన్న బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడి సెంటర్ – 2 లో అనిత టీచర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కవిత, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ, పోషన్ ట్రాకర్ రూప, నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ , హేమలత హాజరై తమ సూచనలతో చిన్నారులను ఆశీర్వదించారు. గ్రాడ్యుయేషన్‌ను ముగించిన ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి వీరిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని టీచర్ అనిత పేర్కొన్నారు. చిన్నారుల విద్యారంభానికి ఇదొక ముఖ్యమైన మైలురాయి అని అతిథులు తెలిపారు. సీడీపీఓ కవిత మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతో ప్రముఖమైనది. బాల్యం నుండి విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బలమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది. గ్రాడ్యుయేషన్ డే వంటి కార్యక్రమాలు పిల్లల్లో నమ్మకాన్ని పెంపొందించడమే కాదు, తల్లిదండ్రుల్లోనూ విద్యపై అవగాహన పెంచుతాయి అని తెలిపారు. సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ ప్రతి బాలుడు విద్యను ప్రారంభించే మొదటి అడుగు అంగన్వాడి కేంద్రం నుంచే మొదలవుతుంది. ఈ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, శారీరక–మానసిక అభివృద్ధి కోసం అందించే సేవలు భవిష్యత్ పాఠశాల జీవితం కోసం వారిని సిద్ధం చేస్తాయి. గ్రాడ్యుయేషన్ డే వంటి కార్యక్రమాలు తల్లిదండ్రుల సహకారాన్ని మరింతగా ఆకర్షిస్తాయి అని ఆమె తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ... చిన్నారులకు మంచి విద్యా ప్రాతినిధ్యం కల్పించేందుకు అంగన్వాడి కేంద్రాలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఈ చిన్నారులు మన భవిష్యత్ పౌరులు. వారిని సమర్థులుగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రగతికి తోడ్పడడం చాలా సంతోషకరం అని అన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులలో ప్రతిభను వెలికితీసేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయి. అంగన్వాడి కేంద్రాల్లో విద్యతో పాటు సాంస్కృతిక పరంగా ప్రోత్సాహం ఇవ్వడం ప్రశంసనీయం. ఇలాంటి గ్రాడ్యుయేషన్ డేలు వారికి గుణాత్మకంగా అభివృద్ధి చెందే దిశగా మార్గనిర్దేశం చేస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్పీ హేమలత, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, మాధవి, రత్న, సంగీత వివిధ సెంటర్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తున్నాం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి రోజు కాలనీలు, బస్తీలలో పర్యటిస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా వేయాల్సిన సీసీ రోడ్డు పనులపై అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ అధికారులకు వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కాంట్రాక్టర్‌లతో మాట్లాడి పనులను చేపటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, సురేందర్‌రెడ్డి, బబ్లు, జనార్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, కాంట్రాక్టర్ నాయక్ తదదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో నోరు జారిన పంచాయతీ కార్యదర్శి

## అతి ఉత్సాహం ప్రవర్తించిన కార్యదర్శి పై తిరుగుబాటు చేసిన గ్రామస్తులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం, రాళ్ల జనగాం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే ప్రస్తుతం మీ దగ్గర ఐదు లక్షలు ఉన్నాయా అని భయపెట్టిస్తున్న గ్రామపంచాయతీ సెక్రెటరీ పద్మ. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆందోళన గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకి, ఇవ్వాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి సీతక్క తెలిపారు కానీ రాళ్ల జనగాం గ్రామంలో గ్రామ పంచాయతి సెక్రటరీ ఏమి ఆలోచించకుండా మీ తాన డబ్బులు ఉంటేనే మీకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయి లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు డబ్బులు ఉన్న వాళ్లకే వస్తాయంటూ మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీలో ఎలాంటి నోటీసు లేదు నోటీసు ఎందుకు వేయలేదు, నిరుపేదలను గుర్తించకుండా ఇలాంటి సర్వే ఏ విధంగా చేస్తున్నారని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని అడిగారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకి ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# మే ఒకటి నుంచి 30 వరకు కొక్కో కబడి శిక్షణ శిబిరాలు

**మద్దూర్ ఏప్రిల్ 29 :** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కోకో మరియు కబడ్డీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెన్నారం వెంకటప్ప ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం కావడం వలన విద్యార్థిలు ఎండకు ఎక్కడ బయటకు వెళ్లకుండా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వెంకటప్ప ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల విద్యార్థి విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# నూతన తాసిల్దార్ కి సన్మానం చేసిన తరుణ్ నాయక్



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డికి వెంకం భావి తండా మాజీ సర్పంచ్ పానుగోతు పాండు రంగానాయక్ కుమారుడు పానుగోత్ తరుణ్ నాయక్ అలాగే లింగవారి గూడెం మాజీ సర్పంచ్ కత్తుల సురేష్ (మీసేవ) కలిసి అయానను సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కట్ట పాండు, మీసేవ శేఖర్, ధరణి వంశీ ,ఏ టు జెడ్ ఆన్లైన్ సర్వీస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో అక్రమ వెలిసిన నిర్మాణాలను నెలమట్టం చేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు




గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పరిధలోని సెయింట్ మైఖేల్ కాలనీ పార్కు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు మంగళవారం తొలగించారు. కమీషనర్ శరత్‌చంద్ర ఆదేశల మేరకు పోలీసుల బందోబస్తు నడుమ జేసీబీలతో అక్రమ నిర్మాణాలను నెలమట్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వాటిని గుర్తించి కూల్చివేతలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీవో జి.వాణి, సీనియర్ అసిస్టెంట్లు బి.శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

## వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై రైతులు అందరూ అవగాహన కలిగి వుండాలని వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యనాయక్ రైతులకు తెలిపారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం భూ భారతిలో పొందుపర్చిన అంశాలపై మండల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు. ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు భూమి సంబంధించిన ఎలాంటి సమస్యలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు విలుందన్నారు. భూభారతి చట్టంలో అటవీ,రెవెన్యూ, సరిహద్దు సమస్యలను జెయింట్ సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని అన్నారు. భూ రికార్డులలో తప్పులు అవి సరి చేసేందుకు అవకాశం ఉంది అని అన్నారు. భూ భారతి లో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకం అని వివరించారు. తహసిల్దార్ జారీచేసిన ఉత్తర్వులపై రైతులకు న్యాయం జరగకపోతే ఆర్డీవో అధికారి సబ్ కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరుగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రబులు,ఎంపీడీవో సోమలింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ కనకం.మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, చాకలిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఎరుకలి యాదయ్య,గోపాల్,మణికంఠ,శరత్,రమేష్, కృష్ణయ్య,అంజి శ్రీను,మండల వివిధ పార్టీల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులపై తనిఖీలు..లోటుపాట్లకు నోటీసులు






క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని ఏడు ప్రైవేట్ ఆసుపత్రులపై మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. పిసిపిఎన్డీటీ యాక్ట్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ నేతృత్వంలో బహుళ సభ్యుల కమిటీ ఈ తనిఖీలు చేపట్టింది. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, రేడియాలజిస్టులు, పాథలాజిస్టులు, ఆసుపత్రి లైసెన్స్‌ల పునరుద్ధరణ, అగ్నిమాపక పరికరాల అమరిక, ధరల పట్టిక ప్రదర్శన, డాక్టర్ల విద్యార్హతల పరిశీలన తదితర అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించింది. ఈ సందర్భంగా కొన్ని ఆసుపత్రుల్లో లోటుపాట్లు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేసి నోటీసులు పంపించారు. ఇదే లోటుపాట్లు పునరావృతమైతే సంబంధిత స్కానింగ్ సెంటర్లను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పిఓ డాక్టర్ అరుంధతి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కేసా రవి, నల్లగొండ సీహెచ్ఓ నర్సింహా, సీహెచ్ఓ మోతీలాల్, హెచ్ఈఓ ప్రభాకర్, డీఈఓ రమేశ్, హెల్త్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణ స్కోప్ సంస్థ లక్ష్యం

## ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేల్పుల సోమ నరసయ్య







చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లాలో బాల్యవివాహాల నివారణ కోసం వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, మత విశ్వాస నాయకులు, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాబోయే పెళ్లిళ్ల కాలంలో, ముఖ్యంగా అక్షయ తృతీయ రోజున, ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూడడం ఈ ప్రచార లక్ష్యం అని మత పెద్దలు, మత విశ్వాస నాయకులు, స్కోప్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాల్య వివాహం ఒక తీవ్రమైన నేరం అని అన్నారు. ఇందులో పాలుపంచుకునే వారెవరైనా, వివాహాన్ని నిర్వహించే వారు గానీ, సహకారం చేసే వారు గానీ చట్టపరంగా శిక్షార్హులవుతారు అని తెలిపారు. జైలు శిక్షలు కూడా విధించబడతాయని తెలిపారు. అక్షయ తృతీయను బాల్యవివాహాల్లేని పండుగగా మార్చేందుకు విశ్వాస నాయకుల ప్రబలమైన మద్దతు కీలకంగా నిల్వనుందని తెలిపారు. ఇది పిల్లల హక్కులను పరిరక్షించే దిశగా సమాజం చూపుతున్న సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. స్కోప్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) ఆధ్వర్యంలో నడుపబడుతున్న చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా (సి ఎం ఎఫ్ ఐ) అనే దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా పనిచేస్తుందని, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఏలియన్స్ అనేది 250 ఎన్ జి ఓ సంస్థల నెట్వర్క్ దేశవ్యాప్తంగా 416 జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తోందని తెలిపారు. అక్షయ తృతీయ పండుగ కొనసాగుతున్న పెళ్లిళ్ల కాలం సందర్భంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు చేపట్టిన కీలక ఉద్యమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలలోని వివిధ మతాల పెద్దలతో , మత విశ్వాస నాయకులు, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) భాగస్వామ్యంలో నడుస్తున్న బాల్య వివాహ రహిత భారతం చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా – సి ఎం ఎఫ్ ఐ) ప్రచారానికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేల్పుల సోమ నరసయ్య, చైల్డ్ లైన్ సభ్యులు మహిపాల్, డిపిఓ, స్కోప్ సోషల్ మొబిలైజర్ బి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన బండి నరేష్

### నరేష్ ను ఘనంగా సన్మానించిన యాదాద్రి భువనగిరి జిల్లా



### యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల మధ్య డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసినట్లు బార్ కౌన్సిల్ సెక్రటరీ వి నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలో హయత్ నగర్ కోర్టు బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్ ఎన్నికయ్యారు. బండి నరేష్ గెలుపు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బండి నరేష్ తన పదవీకాలంలో హయత్ నగర్ కోర్టు బారాసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసి న్యాయవాదులకు, ప్రజలకు తన సేవలందించి ప్రజల మన్ననలను పొందాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# 25 ఏళ్ల క్రితం భయం భయంగా.. ఇప్పుడు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా

### ఘనంగా మాజీ జెడ్పిటిసి బానోతు మంజుల- మాన్సింగ్ సిల్వర్ జూబ్లీ వివాహ వేడుక



**క్రైమ్ మిర్రర్ మద్దిరాల:** ఆ జంట 25 ఏళ్ల క్రితం భయభయంగా పెళ్లి పీటలపై కూర్చున్న దంపతులు మంగళవారం తమ కుమారుడు సభ్యుల ప్రోత్సాహంతో మళ్లీ పెళ్లి పీటలేక్కారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వివాహ వేడుకకు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆది దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు



**రామడుగు, ఏప్రిల్ 29(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 31 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను రామడుగు ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పునర్నిర్మాణానికి నోచుకోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోవడానికి తన వంతు సహాయం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దీనికి సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులకు, సొసైటీ సభ్యులకు, ముదిరాజ్ యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిట్టవేణి రాజు, సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్, వైస్ చైర్మన్ నీలం రవి, డైరెక్టర్లు, పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు, సామంతుల తిరుపతి, రాగం రాజయ్య, మామిడి సుదర్శన్, రాగం వెంకటి, జిట్టవేణి అంజిబాబు, పెసరి రాజమౌళి, సామంతుల తిరుపతి, రాగం లచ్చయ్య, ఈగ రాజేశం, రాగం సంపత్, చిలువేరి కనకయ్య, ఉప్పరి మహేష్, నీలం లక్ష్మణ్ బొమ్మరివేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ఉత్సవాలను విజయవంతం చెయ్యండి

## అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ మేడే జెండా ఎగురవేయాలి

## ఏఐటీయూసీ జిల్లాఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మే డే 139 వ దినోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మికులు ఘనంగా జరుపుకోవాలని అన్నారు.అమెరికాలోని చికాగో మహానగరంలో ఆనాటి నియంత నిరంకుశ బ్రిటిష్ పాలనలో పని గంటలు తగ్గించాలని పోరాటంలో రక్తం చిందించారని గుర్తు చేశారు. ప్రతి మనిషి రోజుకు ఎనిమిది గంటలు పనిచేయాలని పని భారం తగ్గించాలని పోరాడి సాధించుకున్నారుని సంక్షేమ పథకాలతో పాటు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా కుదించి నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వ్యక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చారు అని అన్నారు. కార్మికులు రాజ్యాంగం ప్రకారం కల్పించిన చట్టాల ప్రకారం ఎనిమిది గంటల పని పాటు కనీస వేతనాలు సంక్షేమ పథకాలు అసంఘటిత కార్మిక రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ ఇవ్వాలని ప్రపంచ కార్మికుల చికాగో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మేడే జెండాలను వాడవాడలా గ్రామాల్లో అన్ని మండల కేంద్రాల్లో జెండాలు అరుణ పథకాలు ఎగురవేస్తూ కార్మికులను చైతన్య పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, ఏఐటియుసి మండల కన్వీనర్ రాచర్ల సురేష్,గురజాల శేఖర్,నిమ్మ గంగాధర్, బైర కమలాకర్, క్యాస శంకరయ్య,వడ్లూరి మధు,సుంకే ప్రకాష్,కట్కూరు మల్లయ్య, ఆత్మకూరి రాజేశం,సిగిరి రాజ్ కుమార్, వడ్డేపల్లి ఆనందం,బొమ్మన నరసయ్య, బొమ్మన చింటూ, బొమ్మన ప్రదీప్, లింగయ్య,దొంద సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల దాడికి నిరసనగా పౌర్ణమి డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ పర్యాటకులపై, ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు వ్యతిరేకంగా పౌర్ణమి డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద 26 మంది పర్యాటకులను, ఉగ్రవాదులు హతమార్చినందుకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పౌర్ణమి డాన్స్ స్టూడియో విద్యార్థులు నిరసన తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించి వారి ఆత్మ కు శాంతి చేకూరాలని ప్రార్థన చేశారు. భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేతులు కలపాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పౌర్ణమి డాన్స్ స్కూల్ చిన్నారులు, యాజమాన్యం, చిన్నారుల తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఐకానిక్ సిటీగా మారనున్న మహేశ్వరం ఫ్యూచర్ సిటీ


### ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను పరిశీలించిన ు కె ఎల్ ఆర్



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రానికే ఐకానిక్ సిటీగా మారనున్న ఫ్యూచర్ సిటీ మ్యాప్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. 300 ఫీట్ల రోడ్ సహా కంపెనీలు వచ్చే ప్రాంతాలను గుర్తించారు మహేశ్వరం మహానగరం మారే క్రమంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, కంపెనీలు స్థాపించే ప్రాంతాల్లో దగ్గర ఉన్న గ్రామాలకు ఎంతో మేలు జరగనుందని చెప్పారు.ఇప్పటికే భూముల విలువలు భారీగా పెరిగాయని... భవిష్యత్ లో కోకాపేటను మించనున్న అనువైనం ప్రాంతంగా కందుకూరు, మహేశ్వరం మారనుందని కేఎల్ఆర్ అన్నారు.ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రపంచ స్థాయి సంస్థలను రప్పిస్తున్నారని కిచ్చెన్న గుర్తు చేశారు.ఐటీశాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు సైతం ఫ్యూచర్ సిటీ పనులు పరిశీలిస్తూ అధికారులకు దిశానిర్ధేశం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ పనులు శరవేగంగా నడుస్తున్నాయని కేఎల్ఆర్ గుర్తు చేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా పెద్ద రోడ్లు, మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు.

## మావురాల ఎల్లమ్మకు మహా పూజలు,మంగళహారతులు

### ప్రత్యేక పూల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో స్వయభువై వెలిసిన శ్రీ సూర్యగిరి రేణుకా ఎల్లమ్మ తల్లికి మంగళవారం ఆలయం పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు ఆలయ కమిటీ సభ్యులు. అమ్మవారి దర్శనార్థం రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చారు. రావిరర్యాల గ్రామ దేవతైన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి ప్రతి మంగళ వారం పూలు,పండ్లు,వైవేద్యాలతో బోనాలు చేసి డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఆలయ ప్రాంగణంలో మొక్కుబడులు ఉన్నవారు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి,అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. అమ్మవారి దర్శనార్థం వందలాదిగా భక్తులు తరలి వస్తారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# ఉగ్రదాడితో వణుకుతంటే దిగజారుడు వ్యాఖ్యలా

### కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ వ్యాఖ్యలపై ఆగ్రహం

### మా ఉద్వేగాలతో ఆడుకోవద్దన్న సంతోష్ జగదలే సతీమణి

**పుణె,(క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్‌దలే సతీమణి ప్రగతి జగ్‌దలే నేతలకు ఓ విజ్ఞప్తి చేశారు. ఈ దాడిని రాజకీయం చేయొద్దని, తమ ఉద్వేగాలతో ఆడుకోవద్దని కోరారు.మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె తీవ్రంగా స్పందించారు. ఓవైపు ఉగ్రవాదులు మతం పేరు చెప్పి కాలుస్తుంటే...ఇలాంటి వ్యాఖ్యలతో మమ్ములను అవమానించవద్దని కోరింది. ఉగ్రవాదులకు కులం, మతం లేదని వాడెట్టివార్ చేసిన వ్యాఖ్యలపై ఆమె అభ్యంతరం తెలిపారు. పర్యాటకులను కాల్చేముందు వారి మతం గురించి అడిగారంటున్న వాదనపైనా వాడెట్టివార్ అనుమానం వ్యక్తంచేశారు. ఆ నేత వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఈ క్రమంలోనే ప్రగతి పుణెలో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికీ ఆ ఉగ్రదాడి భయం మమ్మల్ని వీడలేదు. నేను కళ్లు మూసుకున్నప్పుల్లా.. రైఫిల్ పట్టుకున్న వ్యక్తి కనిపిస్తాడు. ఉగ్రవాదాన్ని దగ్గరి నుంచి చూశాం. విద్వేషపూరిత మాటలు విన్నాం. సరిగా నిద్రపోయి ఎన్నిరోజులైందో. ఈ ఘటనను రాజకీయం చేయొద్దు. మా ఉద్వేగాలతో ఆడుకోవద్దని నేతలందరినీ కోరుతున్నానని ఆమె అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన ఆ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో మహారాష్ట్రకు చెందిన సంతోష్ జగ్‌దలే ఒకరు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఒక్కో కుటు-ంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు- ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ వెల్లడించారు. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని క్యాబినెట్ సమావేశం అనంతరం వెల్లడించారు.

# కాంగ్రెస్‌పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదు

### చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్న ఎంపి చామల

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పాక్ పై ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లండి అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎంపీ చామల మాట్లాడుతూ.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేసినపుడు నాయకుడు అనేవాడు ఆలోచించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ, భారతదేశాన్ని కాపాడే పార్టీ. నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలి అనుకుంటే,భారత ప్రధానమంత్రి నివాసం) లో డ్యాన్స్ వేసుకుంటూ కూర్చోవాలి. లేకుంటే రాజకీయాలు మానేసి, రెండు సినిమాలు తీసి నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకోవాలని ఎద్దేవ చేశారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మా మనోభావాలు, ప్రజల, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడవద్దు. మీ నాయకుని లెక్క కుల మతాల మధ్య చిచ్చు పెట్టట్లేదని అన్నారు. నిజంగా నిలదీయాలి అంటే మీ నాయకుడినే నిలదీయాలని ఎంపి అన్నారు. నలుగురు వచ్చి కాల్చిపోతే మీరు పిట్ట కథలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. పవన్ కళ్యాణ్ అడగవలసింది.. నలుగురు ముష్కరులు 28 మందిని చంపితే వారం రోజుల నుంచి అరెస్టు చేయకుండా ఎవరి వైఫల్యం జరిగిందో అడగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యమా? ఇంటెలిజెన్స్ వైఫల్యమా? కాశ్మీర్‌లో 370 లేకుండా చేసి ప్రశాంత వాతావరణం తీసుకొచ్చిన అని చెప్పిన నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188


# వీధిలో చిన్నారిని వదిలేసిన తల్లి

### పోషించే స్థోమత లేదని లేఖలో వెల్లడి

అనంతపురం: ఏ కష్టం వచ్చిందో ఏమో తెలియదు.. కానీ, ఓ తల్లి తన కన్న బిడ్డని పోషించలేక ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. హృదయ విదాకర ఘటపురంలో వెలుగు చూసింది.. ఆధునిక సమాజంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ- పడుతోందని చెబుతున్నా.. కనీసం కన్నబిడ్డలను కూడా పోషించలేని స్థితిలో ఎంతో మంది ఉన్నారని చెప్పడానికి ఈ ఘటన అద్దం పడుతోందనే చెప్పాలి..అనంతపురంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అభం శుభం తెలియని రోజుల వ్యవధిలో ఉన్న చిన్నారిని గుర్తు తెలియని మహిళ రాత్రి సమయంలో విజయనగర్ కాలనీలోని ఓ ఇంటి ముందు వదిలేసి వెళ్లిపోయింది. చిన్నారి ఏడుపును గమనించిన స్థానికులు బయటకు వచ్చి చూడగా ముద్దులొలికే చిన్నారి నుదుటున బొట్టుతో కనిపించింది. చిన్నారి వద్ద ఓ లేఖ ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. లేఖలో తన బిడ్డను నేను పోషించలేక వదిలి వెళ్లిపోతున్నానని.. ఈ బిడ్డకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్లు లేఖలో రాసింది. పోలీసులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.. శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఒకటో పట్టణ పోలీసులు ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

# తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు విలన్ గానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది.. 16 నెలల్లో సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. ఒక్క ఏడాదిలోనే గురుకుల పాఠశాలల్లో 90 మంది విద్యార్థులు చనిపోయారు అని చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని సూచించారు. ఈ రోజు వరకు ఎంత ధాన్యం కొన్నారో ఉత్తమ్ కుమార్ లెక్క చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎన్ని వడ్లు కొన్నారు?.. ఎంత బోనస్ ఇచ్చారో చెప్పాలన్నారు. చెప్పకపోతే మీరు రండలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద ఎందుకు ఏడుస్తున్నారు.. కేసీఆర్ మీకు సంవత్సరం పైనే సమయం ఇచ్చారని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై ప్రజల్లో చర్చ జరుగుతోంది అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. ఇక, సభకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు.. బహిరంగ సభలో రేవంత్ రెడ్డి



పేరు కేసీఆర్ చెప్పలేదని సీఎం బాధపడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవడం లేదని సెటైర్లు.. ఇక, తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పేరు ఎత్తితే వాళ్ళను నక్సలైట్ల పేరుతో కాంగ్రెస్ కాల్చి చంపింది అని గుర్తు చేశారు. చంద్రబాబు చేతిలో నడ్డి విరిగిన కాంగ్రెస్ 2004లో టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంది.. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును టీఆర్ఎస్ పెట్టించింది.. కేసీఆర్ తిడుతున్న వాళ్ళు నాడు సమైక్యాంధ్ర తొత్తుల కింద ఉన్నారు అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్డిఎస్ఎ ఇచ్చిన రిపోర్ట్ నిజమని నిరూపించు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీమంత్రి జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని మీరు, ప్రజలు ఎదురు చూశారు.. అసెంబ్లీలో పిల్లల్ని ఏం పీకలేకపోతున్నారు.. అవతలి టీమ్ బలహీనంగా ఉందని పిల్లల్ని అసెంబ్లీకి పంపుతున్నారు.. కేసీఆర్ ఏ టైంకి, ఎట్లా రావాలో అసెంబ్లీకి వస్తారు.. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చారు.. 41 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి 21 వేల కోట్లు చేశామని చెప్పారు.. ఇప్పుడు రైతు రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారు.. బీఆర్ఎస్ సభను చూసి లాగులు తడుపుకుంటున్నారని సెటైర్లు వేశారు.

# నేడు కేబినేట్ భద్రతా వ్యవహారల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినెట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ- ఒకసారి భేటీ- అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు- భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు- తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ-వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు- పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.



## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

### ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్కు మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## నేడు విజయవాడకు సిఎం రేవంత్

### దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు

### పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి..

కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

### దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న

### పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు

### పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి



సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-oది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది.

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

### రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

### భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

వరంగల్, (క్రైమ్ మిర్రర్): దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.

## జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు

### అతని వ్యవహార శైలి సెల్ఫీ వీడియోలో రికార్డు

### విచరణకు సమన్లు ఇచ్చిన ఎన్ఐఏ

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** పెహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్ పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా.. కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడుసార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది.మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్‌లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి. గల్వాన్ ఘర్షణ తర్వాత ఇండియా నిషేధం విధించిన చైనా మెసేజింగ్ యాప్స్‌లో వీచాట్, క్యూక్యూ ఇంటర్నేషనల్ వంటివి ఉన్నాయి.



## నామినేషన్ దాఖలు చేసిన పాకా

### పార్టీలో వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పాకా వెంకట సత్యనారాయణను ఎంపిక చేయడంతో ఆయన మంగళవారం విజయవాడలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్ధసారధి, ఇతర నేతలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాకా మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తాను బీజేపీలో పని చేస్తున్నానని, బీజేపీ పట్టణ అధ్యక్షుడి నుంచి రాష్ట్ర నేతగా ఎదిగానని, డ్రాఫ్టింగ్ కమిటీ-ఛైర్మన్‌గా, కేంద్ర మంత్రుల బృందానికి కన్వీనర్‌గా, క్రమశిక్షణ సంఘం కమిటీ- ఛైర్మన్‌గా పని చేశానని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి పార్టీలో ప్రాధాన్యత, పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు వస్తుందనేందుకు తనకు రాజ్యసభ ఎంపికే నిదర్శనంమని పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర నేతలు అందరూ తన పేరు సూచించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు-కునేలా పని చేస్తానని అన్నారు. ఏపీలో బీజేపీ బలోపేతం చేస్తూ కూటమి లక్ష్యాలను ముందుకు తీసుకెళతానన్నారు. అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకునేలా కలిసి పని చేస్తామని, దేశం హితం, రాష్ట్రం అభివృద్ధి కోసం కలిసి ప్రయాణిస్తామని స్పష్టం చేశారు. మోదీ నేతృత్వంలో జరిగే అభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. మోదీ, అమిత్ షా, నడ్డాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. వివాదాస్పద చట్టాలు పక్కన పెట్టి మోదీ తీసుకునే నిర్ణయాలు ఆదర్శంగా ఉన్నాయని పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు.

# పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

## సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి..ప్రాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్



ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ- సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు- అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు-వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు-సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉగ్రవాదంపై దేశం ఏకమైందని.. ప్రపంచానికి సందేశం ఇవ్వడానికి పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. ఉగ్రవాద దాడుల ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కోవడానికి సమిష్టి సంకల్పాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అయితే బైసరన్ లోయ తెరిచిన విషయం తమకు తెలియదని కేంద్రం తెలిపింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు.

# మతం పేరుతో చంపేస్తుంటే చూస్తూఊరుకోవాలా?

(మొదటి పేజీ తరువాయి)

**మంగళగిరి, (క్రైమ్ మిర్రర్):** కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సింఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు-వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు




అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు.

హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు. ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం.

## తిరుపతి మంగళంలో దారుణం

### భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం



**తిరుపతి, (క్రైమ్ మిర్రర్):** నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా

### మోడీ తీరుపై మండిపడ్డ జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోడీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

(మొదటి పేజీ తరువాయి)

అంతే కాదు జిల్లాల్లో అన్నిస్థానాల్లో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీదే అంటూ జిల్లా అధ్యక్షులపై కీలక బాధ్యతలు మోపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన జగన్.. పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ.. కీలక సూచనలు చేశారు.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.. రెడ్ బుక్ రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోంది.. చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతాకాదు.. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్నిరంగాల్లోనూ విధ్వంసమే.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది.. మద్దతు ధరలు దొరక్క రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పించారు.. అయితే, రైతుల తరపున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.. ఆ మేరకు జిల్లాల్లో రైతులకు అండగా ఉండాలి.. రైతుల డిమాండ్లపై పోరాటం చేయాలి. వీటిని ప్రజల్లోకి బాగా తీసుకువెళ్లాలి అని సూచించారు.. సాధారణంగా రెండు, మూడు సంవత్సరాలు అయితే కానీ.. ప్రభుత్వంపై వ్యతిరేకత బయటకు కనిపించదు.. కానీ, ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంమీద వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందన్నారు వైఎస్ జగన్.. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ- నిర్మాణం పూర్తిచేయాలి.. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటు-ంది. అందరం కలిసికట్టు-గా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.. జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీది.. ప్రజా సంబంధిత అంశాల్లో ఒకరి ఆదేశాల కోసం మీరు ఎదురు చూడొద్దు.. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలని స్పష్టం చేశారు.. నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసి మొదట కదలాల్సిందే మీరే.. ప్రజలకు అండగా మీరు చేస్తున్న కార్యక్రమాల వల్ల అది రాష్ట్రస్థాయి దృష్టిని ఆకర్షిస్తుంది.

# నాకు బ్రేకప్ స్టోరీస్ ఉన్నాయి..

## అతను ఎన్నో బాయ్ ఫ్రెండ్ అని అడిగేవారు: శృతిహాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్‌గా ఎంతో మంది మనసులు గెలుచుకుంది శృతి. పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో సూపర్ హిట్ అందుకొని ఆ తర్వాత టాలీవుడ్ లో చాలా సినిమా అవకాశాలు దక్కించుకుంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. శృతి హాసన్ సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోను తెగ సందడి చేస్తూ ఉంటుంది. అయితే ఇటీవల శృతి ఎక్కువగా తన బ్రేకప్‌తో ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. గతంలో మైకెల్ అనే విదేశీ వ్యక్తితో తో బ్రేకప్ అయ్యాక.. బాగా డిస్టర్బ్ అయిన శృతి ఆ తర్వాత శాంతనుతో డేటింగ్ చేస్తుంది. వీళ్ళ లవ్ గురించి బహిరంగంగానే ఎప్పుడో చెప్పేసింది. కాని ఎందుకో ఏమైందో కాని శృతి అతనికి కూడా బ్రేకప్ చెప్పింది. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె.. తన రిలేషన్ షిప్స్ పై ఓపెన్ అయ్యింది. ఇలాంటి పని ఎందుకు చేశానా అని తాను బాధపడిన సందర్భాలు లేవని, ఇష్టమైన వారిని మాత్రం కొన్ని సార్లు బాధ పెట్టానని శృతి హాసన్ చెప్పుకొచ్చింది. లైఫ్‌లో ప్రతి ఒక్కరికీ లవ్ ఫెయిల్యూర్ స్టోరీ ఉంటుంది. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాం. నాక్కూడా అలాంటి బ్రేకప్ స్టోరీస్ ఉన్నాయి. తాను ఎలాంటి బాధ లేకుండా రిలేషన్ షిప్స్‌ను ముగించేస్తానని , తన వరకు నిజాయితీగా ఉంటానని.. అందుకే చాలా మంది తనను ఎన్నో నెంబర్ బాయ్ ఫ్రెండ్ తో ఉన్నావంటూ ట్రోల్ చేస్తూ ఉంటారని శృతి హాసన్ పేర్కొంది. తన విషయంలో అన్ని సార్లు ప్రేమలో ఫెయిల్ అవుతున్నాను అంటే నిజమైన ప్రేమను పొందడంలో ఫెయిల్ అవుతున్నానని అర్థం అంటూ వాపోయింది. జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు ఎక్కువగా లేవని స్పష్టం చేసింది. కానీ కొన్నిసార్లు తనకు ఇష్టమైన వారిని బాధపెట్టానని.. అనుకోకుండా జరిగినప్పటికీ అలా చేయకుండా ఉండాల్సింది అనే భావన ఎప్పటికీ ఉంటందని పేర్కొంది. వారికి జీవితాంతం క్షమాపణలు చెబుతూనే ఉంటానని శృతి పేర్కొంది.

## శ్రీలీలకు బాలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!



టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. పుష్ప 2లోని కిస్సిక్ పాటకు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌తో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీలకు తాజాగా మరో భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది.'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీల, అనన్య పాండేలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రధాన హీరోయిన్‌గా శ్రీలీలకే అవకాశం దక్కే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజ్ శాండిల్య కామెడీ చిత్రాలకు పేరుగాంచిన దర్శకుడు కావడంతో, ఈ చిత్రం కూడా అదే తరహాలో ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండనున్నారని టాక్. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా కనిపిస్తోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి చేస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం విడుదల కాకముందే మరో స్టార్ హీరోతో నటించే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇక టాలీవుడ్‌లోనూ శ్రీలీల బిజీగానే ఉంది. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజతో కలిసి 'మాస్ జాతర' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు మరికొన్ని తెలుగు ప్రాజెక్టులు కూడా శ్రీలీల చేతిలో ఉన్నాయి. శ్రీలీల దూకుడు చూస్తుంటే, రష్మిక మందన్నలాగే ఆమె కూడా బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందో లేదో వేచి చూడాలి.

## చెక్ చేసుకుని.. రీస్టార్ట్ చేయాలి..

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం 'హిట్ 3' ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన బాలీవుడ్ ప్రస్తుత పరిస్థితి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రతి పరిశ్రమలో ఏదో ఒక సమయంలో ఇలాంటి గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని చెప్పారు. బాలీవుడ్ తిరిగి నిలదొక్కుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు."బాలీవుడ్ అనే కాదు.. పరిశ్రమ ఏదైనా ఇలాంటి గడ్డు పరిస్థితులు ఎదురుకావడం సహజం. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు అంతటా రాణిస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ.. టాలీవుడ్ కూడా ఇలాంటి రోజులను చూసింది. కొన్ని నెలల పాటు సినిమాలు ఆశించిన ఫలితాలను అందించలేదు. సినిమాలు ఆడక మేము థియేటర్లు మూసి వేసిన సందర్భాల్లూ ఉన్నాయి. అలా, అని కుంగిపోలేదు. మరింత ఉత్సహం, పట్టుదలతో చిత్రాలు రూపొందించి ప్రేక్షకులకు అందించాం. హిందీలోనూ అదే పరిస్థితి రానుందని భావిస్తున్నా. ఇప్పుడున్న రోజుల్లో భాషతో సంబంధం లేకుండా మంచి చిత్రాలను వీక్షించాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. గొప్ప చిత్రాలను తెరకెక్కించాలనే ఆశతో ఫిల్మ్ మేకర్స్ వర్క్ చేస్తున్నారు. బాలీవుడ్ ఒకానొక సమయంలో ఎన్నో అద్భుతమైన చిత్రాలు తెరకెక్కించింది. చిన్నతనంలో ఆయా చిత్రాలను మేమంతా వీక్షించాం. కాబట్టి, ఆ పరిశ్రమ మళ్లీ నిలదొక్కుకుంటుంది. ఇలాంటి గడ్డు కాలం ఎదురైనప్పుడు.. ఒక్కసారి ఆగి మనల్ని మనం



చెక్ చేసుకుని రీస్టార్ట్ చేయాల్సి ఉంటుంది" అని నాని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందిన మూడో చిత్రమే 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా నాని కనిపించనున్నారు. మే 1న ఈ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలను సినిమాపై అంచనాలు పెంచాయి.



## హిట్టు జోడీ.. రెండోసారి

కథానాయకుడు శర్వానంద్ తన తొలి పాన్ ఇండియా చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాని కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇందులో శర్వాకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటించనుంది. ఈ విషయాన్ని చిత్రబృందం శనివారం ప్రకటించింది. 'శతమానం భవతి' తర్వాత శర్వా - అనుపమ కలిసి నటించనున్న రెండో చిత్రమిది. ఇది 1960ల కాలం నాటి ఉత్తర తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగే కథగా ఉంటుంది. ఈ కథకు తగ్గట్లుగానే దీంట్లో అనుపమ మునుపెన్నడూ చూడని రీతిలో రగ్గడ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించనుంది. దీంట్లో ఆమె పాత్ర కథకు బలాన్ని చేకూర్చేలా ఉండనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇక ఈ సినిమా కోసం శర్వానంద్ ఇది వరకెన్నడూ చూడని విధంగా సరికొత్తగా మేకోవర్ అయ్యారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా త్వరలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో.



## మరోసారి లేడీ ఓరియంటెడ్ చిత్రం చేయనున్న సాయిపల్లవి!



నయనతార, కీర్తి సురేష్ వంటి వారు రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్లుగా నటిస్తూనే, వీలైనప్పుడల్లా ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేస్తున్నారు. కానీ కథానాయిక సాయిపల్లవి మాత్రం ఈ ట్రాక్‌లో కాస్త స్లోగా ఉన్నారనుకోవాలి. హీరోయిన్‌గా బిజీగా ఉంటున్న సాయి పల్లవి 'గార్గి' అనే డిఫరెంట్ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్స్ చేశారు. 2022లో విడుదలైన ఈ సినిమా తర్వాత మరో లేడీ ఓరియంటెడ్ ఫిల్మ్‌కి సాయి పల్లవి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వలేదు. ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని తెలుస్తోంది. ఓ సీనియర్ రచయిత ఓ పవర్‌ఫుల్ స్టోరీ రెడీ చేశారని, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్‌కు ఈ కథ నచ్చిందని, ఈ సినిమాలోని మెయిన్ లీడ్ కోసం సాయిపల్లవిని సంప్రదించారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మరి... సాయిపల్లవి మరో ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఇక ప్రస్తుతం హిందీలో 'రామాయణ' చిత్రంతో బిజీగా ఉన్నారు సాయిపల్లవి. అలాగే ఆమె నటించిన హిందీ చిత్రం 'ఏక్ దిన్' (ప్రచారంలో ఉన్న టైటిల్) విడుదలకు సిద్ధమవుతోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.